పురుగులతో వేగలేం..!



గోదాముల వద్ద కూర్చుని నిరసన తెలుపుతున్న కొల్హారీ గ్రామస్తులు

- కొల్హారీ గ్రామస్తుల ఆవేదన
- ఏఎంసీ గోదాముల నుంచి పురుగులు
- గోదాముల వద్ద నిరసన

గుడిహత్నూర్ : ఈ పురుగులతో వేగలేక పోతున్నం సార్.. సాయంత్రం అయ్యిందంటే చాలు ఇంటిని చుట్టేస్తున్నాయి. కనీసం వంట కూడా చేసు కోనివ్వడం లేదు. అష్టకష్టాలతో వంట వండు కున్నా.. తినేటప్పుడు కంచంలో వాలి కడుపు కొడు తున్నాయి. నిత్యావసరాల కోసం నిల్వ ఉంచుకున్న నీళ్లలో కూడా పురుగులు చేరడంతో ఇబ్బంది పడు తున్నాం.. అంటూ కొల్హారీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గోదాముల వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. అధికారులు వెం టనే వచ్చి సమస్యను పరిష్కరించాలని లేదంటే గోదాములను తగలబెడతామని హెచ్చరిస్తున్నారు.

గోదాముల్లో ముక్కుతున్న జొన్న

గత ఏడాది రైతుల నుంచి కొనుగోలు చేసిన జొన్న పంటను జిల్లాలో 5 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న కొల్హారీ, ధనోరా, ఇచ్చోడ, బేలా గోదాముల్లో నిల్వ ఉంచారు. నాటి నుంచి నేటి వరకు ఇవి నిల్వ ఉండడంతో వీటికి పురుగులు పట్టి ముక్కుతు న్నాయి. ఇప్పటికే 60 శాతానికి పైగా జొన్నలను పురుగులు తినేశాయని రైతులు చెబుతున్నారు. అయితే ఈ పురుగులు గ్రామస్తుల ఇళ్లలోకి చేరి అనేక అవస్థలు పెడుతున్నాయి.



పురుగుల ఉధృతి

నిబంధనలకు పాతర..

రైతుల ఒత్తిడితో గత ఏడాది జొన్నలు కొనుగోలు చేసిన అధికారులు వాటిని జిల్లాలో ఉన్న కొల్హారీ, ధనోరా, ఇచ్చోడ, బేలా గోదాముల్లో నిల్వ చేసి స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. దీంతో అవి ముక్కిపోయి పురుగుల పాలవుతున్నాయి. నిల్వలను అమ్మేందుకు ప్రభు త్వం చొరవ తీసుకోకపోవడంతో అధికారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. గోదాముల నిర్మా ణంలో డబ్ల్యూడీఆర్ఏ, నాబార్డ్ అధికారులు నిబం ధనలు పాటించకుండా గ్రామాలకు ఆనుకొని నిర్మించడం మొదటి కారణంగా తెలుస్తోంది. వాస్త వంగా గ్రామాలకు కనీసం 500 మీటర్ల చుట్టూ వరకు నివాస ప్రాంతాలు ఉండకూడదు. కనీస నిబంధనలను పరిగణలోకి తీసుకోకుండా కోట్ల రూపాయలతో వీటిని నిర్మించారు. అయితే గ్రామ స్తులు మాత్రం సమస్య నుంచి విముక్తి కలిగిం చాలని కోరుతున్నారు.

కంచంలో పురుగులు



మేము తాగే నీళ్లలో, స్నానికి పెట్టుకున్న బక్కెట్లలో, తినే కం చంలో పురుగులు ప డుతున్నాయి. అసలు ఎట్లా వీటిని పారదో లేది? ఎన్నిసార్లు వీటిని ఊడ్చేది. ఓపిక నశిం చింది. వెంటనే అధికారులు రావాలే. సమ స్యను పరిష్కరించాలే. లేదంటే మేమే పంట ను బయటపడేస్తాం.

– వాడేకర్ కమలాబాయి, బాధితురాలు, కొల్హారీ

కళ్లలో పడుతున్నాయి



తినే తిండే కాదు. మా పిల్లలు నిద్రపోతుంటే వారి చెవుల్లో పురుగు లు చేరి వారిని ఆసు పత్రి పాలు చేస్తున్నా యి. సాయంత్రం కళ్ల లో, మాట్లాడితే నోటిలోకి చేరుతున్నాయి. అసలు ఇలాంటి సమస్య దేశంలో ఎక్కడా ఉండదు. మా ఓపిక నశించింది. సమస్యను వెంటనే పరిష్కరిస్తే మంచిది. లేదంటే బస్తా లను కాల్చేస్తాం.

– ఎల్లుబాయి, బాధితురాలు, కొల్హారీ గ్రామం

బీసీ రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్‌దే



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గజేందర్

ఇచ్చోడ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందచే సిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని కాంగ్రెస్ బోథ్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. సోమవారం మం డలంలోని జామిడి గ్రామంలో వివిధ పార్టీలకు చెం దిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడంతో వారికి కం డువా పార్టీలోకి ఆహ్వానించా రు. కాంగ్రెస్ చేపడు తున్న సంక్షేమం పట్ల యు వత ఆకర్షితులవుతున్నా రన్నారు. రానున్న రో జుల్లో మరిన్ని సంక్షేమ పథ కాలు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టను న్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్య క్షుడు కల్లెం నారాయణ్‌రెడ్డి, సత్యవతి కోటేష్, శేషారా వు, బోలే ప్రభాకర్, బాలాజీ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

బోథ్: సొనాల గ్రామంలోని పురాతన రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ బోథ్ ని యోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. సోమ వారం ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షలతో షె డ్డు నిర్మిస్తామన్నారు. రూ.30 లక్షలతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆడె గజేందర్‌ను శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, రమేశ్ బత్తుల, సీ నియర్ నాయకులు గాజుల పోతన్న, రామాయి రా ము, గంగారెడ్డి, చిలుకూరి నరేందర్, హరీశ్, అ మృత్‌రావు, అనిల్, ప్రవీణ్, సాగర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

బోథ్: కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. సొనాల మండల కేంద్రంతో పాటు గుర్రాలతండా, ఘన్‌పూర్ గ్రామా ల్లో సోమవారం సీసీరోడ్డు పనులను ప్రారంభిం చారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు నియోజక వర్గానికి తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తా మన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్ బ త్తుల, గాజుల పోతన్న, గంగారెడ్డి, చెట్లపెల్లి అనిల్, అమృత రావు పాటిల్, హరిసింగ్, శ్రీధర్ ముండే, అంకుష్, రాజేశ్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



బోరుబావిని పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్

ఇచ్చోడ: నీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని మాదపూర్ గ్రామంలో పర్యటించి బోరుబావులను పరిశీలించారు. తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో నరేందర్‌గౌడ్, పంచాయతీ కార్యద ర్శి ఉన్నారు.

నీటి ఎద్దడి తీర్చాలని వినతి

నేరడిగొండ: వేసవిలో తమ గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మండలంలోని నాగమల్యాల్, పీచర, లక్ష్మీపూర్, అద్దాల తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన పటేళ్లు, గ్రామస్తులు పేర్కొన్నారు. సోమ వారం మాజీ ఎంపీ సోయం బాపురావును ఆదిలాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సమస్య లను వివరించారు. వేసవి వచ్చిందంటే తమకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. స్పందించిన మాజీ ఎంపీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- ఐటీడీఏ ఏవో దామోదర స్వామి



ఆర్జీలు స్వీకరిస్తున్న ఏవో దామోదర స్వామి

ఉట్నూర్‌రూరల్: గిరిజనుల సమస్యలు పరిష్కరిం చాలని ఐటీడీఏ ఏవో దామోదర స్వామి అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో వివి ధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు ఆర్జీ లను స్వీకరించారు. ఉట్నూర్ మండలం వేణునగర్ గ్రామానికి చెందిన రాజేశ తనకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గుడిహత్నూర్ మండలం టాకిగూడ గ్రామానికి చెందిన చంద్రభాన్ బోరుబావి మం జూరు చేయించాలని, నార్నూర్ మండలం తాడిహ త్నూర్ గ్రామానికి చెందిన శ్రద్ధ తమ గ్రామానికి అంగన్‌వాడీ సెంటర్ మంజూరు చేయించాలని కోరారు. వీరితో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్, రెండు పడకల ఇల్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయం , రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పిం చారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఏవో సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో పీవీటీజీ ఏపీవో మెస్రం మనోహర్, ఈఈ తానాజీ, పీహెచ్‌వో సం దీప్, మేనేజర్ శ్యామల, డీపీవో ప్రవణ్, జేడీఎం నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వెంకట రమణ

తాంసి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వ హించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మండల ప్రత్యేకాధికారి వెంకట రమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మం డల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి బహిరంగ వేదిక నిర్వహించారు. ఇప్పటివరకు వచ్చిన 64 దర ఖాస్తులపై విచారణ చేపట్టారు. పాలోది గ్రామానికి చెందిన కొమ్ముల రాధకు గతంలో పాలోది శివారు లో 2 ఎకరాల అసైన్డ్ భూమికి కేటాయించారు. అనారోగ్య కారణాలతో ఒక సంవత్సరం భూమిని సాగు చేయకపోవడంతో భూమిని ఇతర వ్యక్తికి కేటాయించారని దంపతులు ప్రజావాణిలో దర ఖాస్తు చేసుకున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేకాధికారి వెంకట రమణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహ సీల్దార్ లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ గణేశ్, తదితర లు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



తనిఖీ చేస్తున్న సెక్టోరియల్ అధికారిణి

నార్నూర్: మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా సెక్టోరియల్ అధి కారి ఉదయ్ శ్రీ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా గుడ్డు ఇవ్వకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులు సరిగా లేకపోవడంతో ఫోన్లో డీఈవోకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రధా నోపాధ్యాయునికి సూచించారు.

సామూహిక లింగాష్టక పారాయణం



పారాయణంలో పాల్గొన్న భక్తులు

బోథ్: సొనాల మండల కేంద్రంలోని శ్రీరాజ రాజేశ్వర మందిరంలో సోమవారం సామూ హిక లింగాష్టక పారాయణం నిర్వహించారు. ప్రతీ సోమవారం ఆలయంలో లింగాష్టక పా రాయణం నిర్వహిస్తామని శివాలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొత్తం 21 వారాల పాటు సామూహిక లింగాష్టక పారాయణం కొనసాగుతుందన్నారు. .

అలరించిన కళాప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న ఆదివాసీ కళాకారులు

ఇచ్చోడ: మండలంలోని దుబార్‌పేట్ గ్రా మానికి చెందిన ఆదివాసీ కళాకారులు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్మిమారి గ్రామంలో నిర్వహించిన కళా ప్రదర్శనలో కొమ్ముకోయ నృత్య ప్రదర్శన చేసి అలరించారు. తెలం గాణ రాష్ట్రం తరఫున మధ్యప్రదేశ్‌లో కళాప్ర దర్శన ఇచ్చినట్లు సకలకళ సంక్షేమ డైరెక్టర్ కాత్లే శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు రామకృష్ణ, అయోధ్య రామ య్య, సత్తయ్య, అనిత, వనతి, సునీత, వెంక టలక్ష్మి పాల్గొన్నట్లు తెలిపారు.

రథయాత్ర విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఎస్పీ నాయకులు

బోథ్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదా నం నుంచి తెలంగాణ బీసీ, ఎస్టీ, ఎస్సీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్తంగా ఏప్రిల్ 14నుంచి నిర్వ హించే మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి అన్నెల లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను చైతన్య పరుస్తూ ఈ పాదయాత్ర సాగనుందన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 80 శాతం రిజర్వేషన్లను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని, అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకు లు వెంకటేశ్, రమేశ్, ప్రవీణ్, నరేశ్, సాగర్, హరి, లక్ష్మణ్, అరవింద్ పాల్గొన్నారు.

‘మందకృష్ణ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ’



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తాంసి: మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం తోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ అన్నారు. సోమ వారం తాంసి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాసనసభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరా భిషేకం చేశారు. గ్రామంలో డప్పుచప్పులతో గ్రా మ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించా రు. జాతి బిడ్డలు అందరూ చదువుపై దృష్టి సారిం చాలన్నారు. రిజర్వేషన్ అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, తారుడి అరుణ్, దాసరి అశోక్, శంకర్, మహేశ్, కిరణ్, నిఖిల్, స్వామి, రవి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ధర్నా



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

కైలాస్‌నగర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆవిర్భవించి 50 ఏళ్ల స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో అం గన్‌వాడీల సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.18 వేల కనీస వేతనం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. సర్కారు బడుల మాదిరిగానే అంగన్‌వాడీలకు ఒకపూట బడి, వేసవి సెలవులు అమలు చేయాలన్నారు. గతేడాది జూలై లో పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీలు, ఆయా లకు వెంటనే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల న్నారు. అనంతరం తమ సమస్యలతో కూడిన విన తిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. సంఘ నాయకు లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ గ్రామం విలీనంపై హర్షం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు

ఉట్నూర్‌రూరల్: రాష్ట్ర విభజన అనంతరం మల్లా పూర్ గ్రామం ఇంద్రవెల్లి మండలం నుంచి సిరికొం డ మండలంలో కలిపారని, దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడుతూ ఆనాటి జిల్లా కలెక్టర్ దివ్య దేవ రాజన్, తాను పిసా కోఆర్డినేటర్ హోదాలో ఉన్న సమయంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా మన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత మళ్లీ ఇంద్రవెల్లి మండలంలో విలీనం చేయడం జరిగిందన్నారు.

క్లుప్తంగా

జాబ్‌మేళాకు స్పందన



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ సంగీత

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల లో సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాకు వి శేష స్పందన లభించింది. తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో హెచ్‌డీఎఫ్ సీ, యాక్సిస్ బ్యాంకులలో ఎగ్జిక్యూటివ్ పోస్టు లకు ఇంటర్వ్యూ నిర్వహించారు. 35 మంది అ భ్యర్థులు హాజరు కాగా, 8 మందిని ఎంపిక చే శారు. కళాశాల ప్రిన్సిపాల్ జె.సంగీత మాట్లా డుతూ నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నా రు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవా లని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వై స్ ప్రిన్సిపాల్ జగ్‌రాం అంతర్వేది, ఇమ్రాన్ అ లీ, మంజుల, సంతోష్, వినయ్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

ఆదిలాబాద్‌రూరల్: విద్యార్థి దశ నుంచే లక్ష్యా న్ని ఎంచుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కా మర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వనిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరి జన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల విద్యార్థు లకు భవిష్యత్ అవకాశాలపై మార్గ నిర్దేశం చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీకాం చదివినంతరం అనేక అవకాశాలు ఉన్నా యన్నారు. విలువైన సమయాన్ని వృథా చేయ కుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నా రు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివ కృష్ణ, కామర్స్ అధ్యాపకులు ప్రీతం రాజు, గణేష్, జితేందర్ పాల్గొన్నారు.

27న వారసంత వేలం

ఇంద్రవెల్లి: ఈనెల 27న ఇంద్రవెల్లి మేజర్ గ్రా మపంచాయతీ పరిధిలోని వార సంత, దినసరి సంత, వ్యాపార సముదాయాలకు వేలం నిర్వ హించనున్నట్లు గ్రామపంచాయతీ ఈవో సం జీవ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ముందస్తు డిపాజిట్ చెల్లించి వేలం పాట లో పాల్గొనాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జవాన్‌కు ఘన స్వాగతం



ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామానికి చెం దిన ఏనుగు ప్రవీణ్ రెడ్డి ఆర్మీలో విధులు నిర్వ ర్తించి పదవీ విరమణ చేసి సోమవారం గ్రామా నికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పలు వీధుల గుండా శోభా యాత్ర చేపట్టారు. 22 ఏళ్ల నుంచి ఆర్మీలో విధు లు నిర్వహిస్తూ దేశసేవ చేసి పదవీ విరమణ పొందిన ప్రవీణ్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.

బియ్యం లారీ పట్టివేత

ఇచ్చోడ: మండల కేంద్రంలో ఆదివారం రాత్రికి అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీని ఇచ్చో డ పోలీసులు పట్టుకున్నారు. ముందస్తు సమా చారం మేరకు వాహనాలు తనిఖీలు చేస్తుండ గా నిర్మల్ వైపు నుంచి నాగ్‌పూర్ వైపు వెళ్తున్న బియ్యం లారీని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తర లించారు. లారీలో 290 క్వింటాళ్ల బియ్యం ఉ న్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

‘ప్రతీ నిరుద్యోగికి రుణం ఇవ్వాలి’

ఆదిలాబాద్‌రూరల్: ఏజెన్సీ ప్రాంతంతో పాటు మైదాన ప్రాంతాల్లోని అర్హత గల ప్రతీ ఆది వాసీ పర్ధాన్ నిరుద్యోగికి రాజీవ్ యువ వికా సం పథకం కింద రుణాలు మంజూరు చేయా లని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షు డు సెడ్మకి సుభాష్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మా ట్లాడారు. ఉద్యోగ అవకాశాలు లేక సంక్షేమ ప థకాలు అందక చాలా మంది ఆదివాసీ పర్ధాన్ సమాజ్ నిరుద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది ఎ దుర్కొంటున్నారన్నారు. గత బీఆర్ఎస్ హ యాంలో 2018–2021 సంవత్సరంలో మం జూరైన రూ. 380 కోట్లు బ్రేకర్‌తో సంబంధం లేకుండా యథావిధిగా మంజూరు చేయాలన్నా రు. సమావేశంలో నాయకులు మడావి దిగంబ ర్, మెస్రం భాస్కర్, సాయి పాల్గొన్నారు.

సేవారత్న పురస్కారం అందుకున్న సత్యరాజ్

గుడిహత్నూర్: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఉపారపు సత్యరాజ్ ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన స్వర్ణనంది సేవారత్న పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా సేవారత్న పురస్కారం అందుకున్నాడు. రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి పలు సా మాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. దీంతో ఆయన సేవలను గుర్తించిన వీరు ఆయ నకు పురస్కారం అందించి గౌరవించారు.

సంక్షిప్త వార్తలు

నేడు వారసంత వేలం

బోథ్: బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ వారసంతకు మంగళవారం వేలం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ ఈవో అంజయ్య సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ. 40 వేల నగదును చెల్లించాలన్నారు. ఉదయం 11 గం టలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పరామర్శ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్ప త్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న గాదిగూడ, ఉట్నూర్, నార్నూర్, జైనూర్ మండలాలకు చెందిన బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థి తిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ దాసాంజనేయ హనుమాన్ ఆలయ కమిటీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సోమవారం ఎన్ను కున్నారు. గత ఆరు సంవత్సరాలుగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించిన చిలుకూరి సుభాష్ రెడ్డి, కోరెడ్డి లెనిన్‌లను మరోసారి కాల నీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బండి వ్యాఖ్యలపై ఫిర్యాదు

ఉట్నూర్‌రూరల్: కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ ఆధ్వర్యంలో సోమవారం ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాయకులు పొన్నసాయి, జాడి వెంకటేశ్, సూర్యభాన్, కొత్తపల్లి మహేశ్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ఉట్నూర్‌రూరల్: మర్సుకోల రాంజీగోండ్ 167వ వర్ధంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో ఐటీ డీఏ ఏవో దామోదర స్వామి చేతుల మీదుగా తెలం గాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో సోమవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఏప్రిల్ 8న వర్ధంతి నిర్వహించడం జరుగుతుందని వర్ధంతి సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు.

ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలి

బోథ్: ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలని ఎం పీడీవో రమేశ్ అన్నారు. సోమవారం మండలం లోని కంటెగాం, లంబాడితండా, నిగిని, మర్లపెల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో నీటి వనరు లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో అతుల్, ఏపీవో జగ్దేరావ్, పంచాయతీ కార్యదర్శు లు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులు దహనం

ఆదిలాబాద్‌టౌన్: ఎన్నికల సమయంలో దివ్యాంగు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు నగేశ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదుట దివ్యాంగుల బడ్జెట్‌లో సరైన నిధు లు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ బడ్జెట్ ప్రతు లను దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో దివ్యాం గులకు ఆసరా పింఛన్ రూ.6వేలు ఇస్తామని, ఆరు గ్యారంటీల్లో 5 శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చా రని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సన్మానం

బోథ్: మండలంలోని మర్లపెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తొమ్మిది సంవత్స రాలుగా ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహి స్తున్న సవిత ఇటీవల బదిలీపై వెళ్లడంతో సోమ వారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ప్రధా నోపాధ్యాయురాలు హన్సరున్నీసా బేగం, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నేరడిగొండ: ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని తహసీల్దార్ కలీమ్ అన్నారు. సోమవారం తహ సీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభించారు. వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల గొంతు తడిపేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు.

ఇంద్రవెల్లి: వివిధ పనులు నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వెంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎం పీడీవో భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చలివేం ద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో జీవన్‌రెడ్డి, ఈవో సం జీవ్‌రావు, ఏమాయికుంట పంచాయతీ కార్యదర్శి రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.